ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 01-08-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక : 44 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## గోదావరి గర్జన!



- 48 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం
- 11.44 లక్షల క్యూసెక్కుల వరద నీటి విడుదల
- గంటగంటకూ పెరుగుతున్న వరద ఉధృతి
- రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నింటికీ భారీ ఇన్‌ఫ్లో

## చేయూతకు సీఎం గ్రీన్ సిగ్నల్!



- ఆగస్టు 15 నుంచి కొత్త పింఛన్లు
- అర్హుల గుర్తింపునకు సీఎం ఆదేశం
- వితంతువులు, దివ్యాంగులకు ఊరట
- ఇందిరమ్మ చీరల్లో కొత్త డిజైన్లు
- ఎల్‌నినోపై అప్రమత్తమైన సర్కార్
- గ్రామాభివృద్ధిపై సీఎం ఫోకస్

# భారీ నిర్ణయాల భేరి



**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దేశీయ ఇంధనం, వ్యవసాయం, సముద్ర ఆధారిత వనరులు, క్రీడారంగాల సమగ్ర వికాసం లక్ష్యంగా రూ. 4.25 లక్షల కోట్లకు పైగా విలువైన 4 ప్రధాన పథకాలకు, వాటి పొడిగింపులకు ఆమోదం తెలిపింది. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ సాధనలో ఈ నిర్ణయాలు కీలక మైలురాయిగా నిలవనున్నాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ పథకాల ద్వారా ఇంధన స్వయం సమృద్ధి, రైతు సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగతి, క్రీడా రంగానికి అంతర్జాతీయ స్థాయిలో ఊతం లభిస్తుందని తెలిపింది.

ఫ్లోటింగ్ సోలార్ ఫోటోవోల్టాయిక్ ప్రాజెక్టుల అభివృద్ధికి రూ. 5,070 కోట్ల ఆర్థిక వ్యయంతో 'ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజన' పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుండి 2030-31 వరకు అమలుకానున్న ఈ పథకం ద్వారా కనీసం రెండు గంటల స్టోరేజ్ సామర్థ్యంతో (మొత్తం 10,000 MWh) 5,000 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులను నిర్మిస్తారు.

మిగతాది 2 లో..

- 4.25 లక్షల కోట్ల మెగా నిర్ణయాలు
- సూర్య సరోవర్‌కు 5,070 కోట్ల గ్రీన్ బూస్ట్
- 'సముద్ర మంథన్'తో ఇంధన వేట
- పీఎం-కిసాన్‌కు మరో 5 ఏళ్ల ఊరట
- రైతు ఖాతాల్లో కొనసాగనున్న డీబీటీ
- ఖేలో ఇండియాకు భారీ నిధుల జోష్
- సోలార్‌తో కార్బన్ ఉద్గారాలకు చెక్
- ఆత్మనిర్భర్ భారత్‌కు క్యాబినెట్ బలం
- ఇంధనం.. రైతు.. క్రీడలకు మెగా ప్యాకేజ్

# ఏపీలో ముసాయిదా ఓటర్ల జాబితా

- 3.71 కోట్ల ఫారాలు స్వీకరణ
- 15.22 లక్షల మరణించిన ఓటర్లు
- 7.37 లక్షల డూప్లికేట్ ఓట్లు
- ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు
- అక్టోబర్ 3న తుది జాబితా
- పార్టీలతో ఈసీ ప్రత్యేక భేటీ



2 లో

**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక సవరణ ముసాయిదా ఓటర్ల జాబితాను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వే (ఎన్యూమరేషన్ ప్రక్రియ) మే 14, 2026 నుంచి జూలై 24, 2026 వరకు నిర్వహించారు.

# జనన-మరణాల బిల్లు ఆమోదం

- డిజిటల్ నమోదుకు గ్రీన్‌సిగ్నల్
- జనన మరణాల అనుసంధానం
- ప్రభుత్వ సేవలకు లింక్
- విపక్ష నిరసనల మధ్య
- చర్చ లేకుండానే ఆమోదం
- రాజ్యసభకు బిల్లు






2 లో

**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా మరో కీలక బిల్లుకు ఆమోదం తెలిపింది. సభలో ప్రతిపక్ష ఎంపీలు నిత్యం నిరసనలు

# భోగాపురానికి గ్రీన్‌సిగ్నల్




2 లో

- ఆగస్టు 17 నుంచి సేవలు
- ఎయిర్‌లైన్స్ షెడ్యూల్ ఖరారు
- అంతర్జాతీయ సర్వీసుల విస్తరణ
- ఉత్తరాంధ్రకు వైమానిక ఊపు

# ఒడిశాలో పీజీ పరీక్ష కలకలం

- వాట్సాప్‌లో ప్రశ్నపత్రం వైరల్
- పరీక్షలోనే సమాచారం లీక్
- మొబైళ్లపై పూర్తి నిషేధం
- భద్రతా లోపంపై విచారణ
- పరీక్ష రద్దుపై ఉత్కంఠ



2 లో

**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** దేశవ్యాప్తంగా నీట్ వివాదం వేడి చల్లారకముందే, ఒడిశాలో మరో పరీక్షా అక్రమం వెలుగు చూసింది. ఒడిశా యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పరిధిలోని మెడికల్ పీజీ థియరీ పరీక్షల ప్రశ్నాపత్రం పరీక్ష జరుగుతుండగానే వాట్సాప్ గ్రూప్‌లలో ప్రత్యక్షం కావడం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వం సమగ్ర దర్యాప్తునకు ఆదేశించింది.

పరీక్ష సమయంలోనే వ్యాప్తి..

జులై 27న పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికే (ఉదయం 9:58 గంటల సమయంలో) ప్రశ్నపత్రంతో పాటు దానికి సంబంధించిన సమాధానాలు కూడా కొన్ని వాట్సాప్ నంబర్ల ద్వారా సర్క్యులేట్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయి.

ముందస్తు 'లీక్' కాదన్న అధికారులు..

గంజాం జిల్లా బ్రహ్మపురలోని ఎంకేసీజీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హరేకృష్ణ దొళాయి స్పందిస్తూ.. 'పరీక్ష ప్రారంభానికి ముందే పేపర్ బయటకు వస్తే దాన్ని లీక్ అంటారు. కానీ ఇక్కడ పరీక్ష ప్రారంభమైన తర్వాత హాల్ లోపలి నుంచి ఫోటో తీసి బయటకు పంపినట్లు సమాచారం. కాబట్టి ఇది భద్రతా లోపం వల్ల జరిగిన 'అనధికారిక సమాచార వ్యాప్తి' అని స్పష్టం చేశారు.

# రేషన్ కార్డుదారులకు ఊరట

- ఈ-కేవైసీకి మరో నెల గడువు
- ఆగస్టు 31 వరకు అవకాశం
- మూడు నెలల బియ్యం ఒకేసారి
- రేషన్‌కు ఈ-కేవైసీ అడ్డంకి కాదు
- రాష్ట్రవ్యాప్తంగా గడువు పొడిగింపు
- లబ్ధిదారులకు డబుల్ గుడ్‌న్యూస్

2 లో

# డీఎస్సీపై అంబటి బాంబ్

- లోకేష్ రాజీనామాకు డిమాండ్
- సీబీఐ విచారణ కోరిన వైసీపీ
- స్పోర్ట్స్ కోటాపై వివాదం
- జీవో మార్పులపై ప్రశ్నలు
- అక్రమాలపై విచారణ డిమాండ్
- నియామకాలపై రాజకీయ రగడ



2 లో

**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** గుంటూరులో మెగా డీఎస్సీ నియామకాలపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. మెగా డీఎస్సీ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, వాటిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ గుంటూరు జాయింట్ కలెక్టర్‌కు వైసీపీ నేతలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఎస్సీ నియామకాల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కుట్రపూరిత ప్రణాళికతో వ్యవహరించిందని విమర్శించారు.

# రాహుల్‌కు ప్రివిలేజ్ నోటీసు

- అనురాగ్ ఠాకూర్ ఫిర్యాదు
- అమిత్ షాపై వ్యాఖ్యలే కారణం
- క్షమాపణ చెప్పాలన్న బీజేపీ
- స్పీకర్ పరిశీలనలో నోటీసు
- పార్లమెంట్‌లో రాజకీయ వేడి

2 లో

# మోడీ మరో వీడియో విడుదల

- పేపర్ లీక్ గ్యాంగ్‌కు హెచ్చరిక
- నిందితులను వదిలేది లేదు
- యాంటీ లీక్ బిల్లుపై మోడీ
- పరీక్ష వ్యవస్థకు రక్షణ కవచం
- 10 ఏళ్ల జైలు.. భారీ జరిమానా
- కఠిన చర్యలపై ప్రధాని స్పష్టం

2 లో

# రేషన్ కార్డుదారులకు ఊరట



**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** సూపర్ ఎల్ నినో ప్రభావం కారణం కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్నవారికి మూడు నెలల బియ్యం ఒకేసారి ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు ఆదేశాలతో పాటు బియ్యాన్ని పంపిణీ చేసింది. ఈ క్రమంలో రేషన్ కార్డు ఈ కేవైసీ శు క్రవారం తో ముగియగా.. ఇప్పటి వరకు వివిధ కారణాలతో కేవైసీ పూర్తి చేసుకొని వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊరట కలిగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. రేషన్ కార్డుల ఈ-కేవైసీ నమోదు గడువు ముగియడంతో, ఆ గడువును ఆగస్టు 31 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

తొలుత జీహెచ్ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించినప్పటికీ, ఇతర జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా వర్తింపజేసింది. రాష్ట్రంలో 'సర్' ప్రక్రియ కొనసాగుతుండటం, పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ఈ గడువును పెంచినట్లు అధికారులు వెల్లడించారు.

మరోవైపు రేషన్ కార్డుదారులకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ-కేవైసీ ప్రక్రియతో సంబంధం లేకుండానే నేటి నుంచి ఒక్కో కార్డుదారునికి మూడు నెలల రేషన్ సరుకులను ఒకేసారి పంపిణీ చేయనున్నారు. గడువు పొడిగింపు వల్ల ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారులు ఆగస్టు 31 వరకు సమీప రేషన్ డీలర్ వద్ద ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని, రేషన్ పంపిణీకి ఈ-కేవైసీ అడ్డంకి కాదని అధికారులు స్పష్టం చేశారు.

# మోడీ మరో వీడియో విడుదల




**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై మొన్నటి వరకు ఆందోళనలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కూడా చేశారు. దీంతో ఆందోళనలు విరమించారు విద్యార్థులు. అయితే తాజాగా ఈ పేపర్ లీకేజీ వ్యవహారంపై మరో వీడియోను ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

పార్లమెంట్ లో యాంటీ పేపర్ లీక్ బిల్లును పాస్ చేసినట్లు ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. ఈ బిల్లు మన పరీక్ష వ్యవస్థను మరింత పటిష్టం చేయనుందని వెల్లడించారు. ఇక పేపర్ లీక్ గ్యాంగ్స్ ను వదిలిపెట్టబోమంటూ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటి వరకు మూడు వీడియోలు విడుదల చేయగా....ఇది నాల్గవది.

కాగా తాజాగా యాంటీ పేపర్ లీక్ బిల్లుకు పార్లమెంట్లో ఆమోదముద్ర పడింది. ఈ బిల్లు ప్రకారం పేపర్ లీక్ కేసుల్లో దోషులకు గరిష్టంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడనుంది. దాంతో పాటు రూ.50 లక్షలు జరిమానా విధించే అవకాశం కూడా ఉంటుంది. వ్యవస్థీకృత నేరాల్లో దోషులకు కనీసం ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10 కోట్ల జరిమానా విధించేలా నిబంధనలు పెట్టారు.

# రాహుల్‌కు ప్రివిలేజ్ నోటీసు



ANURAG SINGH THAKUR
Member of Parliament (Lok Sabha)
Former Cabinet Minister
Government of India

CHAIRPERSON:
Standing Committee on Coal, Mines and Steel
MEMBER:
Public Accounts Committee (PAC)

Date: 30 July 2026

NOTICE OF BREACH OF PRIVILEGE AND CONTEMPT OF THE HOUSE
Under Rule 222 read with Rule 223 of the Rules of Procedure and Conduct of Business in Lok Sabha

Subject: Notice of Breach of Privilege and Contempt of the House under Rule 222 read with Rule 223 of the Rules of Procedure and Conduct of Business in Lok Sabha against Shri Rahul Gandhi, Leader of Opposition, Lok Sabha.

Respected Sir,

I, Anurag Singh Thakur, Member of Parliament, Lok Sabha, wish to give notice, in terms of Rule 222 read with Rule 223 of the Rules of Procedure and Conduct of Business in Lok Sabha, of a question of privilege concerning the conduct of Shri Rahul Gandhi, Leader of Opposition, during proceedings of the House on 29 July 2026. I request that the matter be admitted and, if you deem fit, referred to the Committee of Privileges for detailed examination under Rule 227.

Grounds of the Motion

1. Use of unparliamentary and derogatory language (violation of Rule 352):- During his address to the House, Shri Rahul Gandhi, while narrating a purported conversation with a student, categorised persons into three classes, "students", "idiots" and "andhbhakts", the latter two terms being used to characterise citizens and, by clear implication, political opponents and supporters of the Government. This drew immediate objection from the Parliamentary Affairs Minister, Shri Kiren Rijiju, who demanded that the words be expunged as unparliamentary. But still, Shri Rahul Gandhi has repeated the words, even after being warned by the chair.

2. Description of Rules:- The terms "idiot" and "andhbhakt" fall squarely within the category of words that successive Lok Sabha Secretariat compilations of unparliamentary expressions have held unfit for use in the House, alongside terms such as "foolish", "incompetent" and other derogatory epithets. Their use is a direct violation of:

Rule 352(ii), which bars a Member from making personal references by way of imputing a motive to, or questioning the bona fides of, any person unless imperatively necessary to the debate.
Rule 352(iii), which prohibits the use of offensive expressions.
Rule 352(vii), which bars defamatory words directed at any individual or class of persons. Terming a section of citizens as "idiots" and "andhbhakts" on the floor of the House is offensive, derogatory, and demeans the dignity of Parliament, constituting contempt of the House.

Residence: 1, Kamraj Marg, New Delhi-110 011 • Tel.: +91-11-23012365, E-mail: mphamirpur@gmail.com

**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** పార్లమెంట్ వేదికగా అధికార, విపక్షాల మధ్య రాజకీయ వేడి ముదిరింది. లోక్‌సభాపక్ష నేత రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా బీజేపీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ సభాహక్కుల ఉల్లంఘన నోటీసు జారీ చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై నిరాధారమైన ఆరోపణలు చేయడంతో పాటు, సభలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఆయన లోక్‌సభ స్పీకర్‌కు ఈ నోటీసు సమర్పించారు. విద్యార్థుల నిరసనలపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై రాహుల్ గాంధీ తప్పుడు, ఆధారాలు లేని ఆరోపణలు చేశారని అనురాగ్ ఠాకూర్ తమ నోటీసులో పేర్కొన్నారు. సభలో విద్యార్థులతో మాట్లాడిన సంభాషణను వివరిస్తూ రాహుల్ గాంధీ పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధమైన పదజాలాన్ని ఉపయోగించారని, స్పీకర్ హెచ్చరించినా తన వ్యాఖ్యలను రిపీట్ చేశారని ఆరోపించారు. ఈ మేరకు లోక్‌సభ నిబంధనల ప్రకారం సభలోని వ్యక్తులపై ముందస్తు నోటీసు ఇవ్వకుండా నిరాధార ఆరోపణలు చేయడం, సభా గౌరవాన్ని తగ్గించేలా మాట్లాడటం తీవ్రమైన సభాహక్కుల ఉల్లంఘన క్రిందికి వస్తుందని ఠాకూర్ పేర్కొన్నారు.

బేషరతుగా క్షమాపణకు డిమాండ్..

రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన అనురాగ్ ఠాకూర్, ఈ వ్యవహారాన్ని సమగ్ర విచారణ నిమిత్తం ప్రివిలేజ్ కమిటీకి బదిలీ చేయాలని కోరారు. అంతేకాకుండా సభకు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ నోటీసు స్పీకర్ ఓంబిర్లా పరిశీలనలో ఉండటంతో, రాహుల్ గాంధీ వివరణ.. స్పీకర్ తీసుకోబోయే నిర్ణయంపై హస్తిన పాలిటిక్స్‌లో ఉత్కంఠ నెలకొంది.

# ఏపీలో ముసాయిదా ఓటర్ల జాబితా

మొదటి పేజీ తరువాయి




అనంతరం శుక్రవారం (31-07-2026) రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3.71 కోట్ల మంది పౌరులు తమ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సమర్పించినట్లు సీఈవో వెల్లడించారు. ఈ ప్రక్రియలో భాగంగా సమాచారాన్ని పరిశీలించగా.. రాష్ట్రంలో సుమారు 15.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించామని, మరో 7.37 లక్షల మందికి రెండు విభిన్న ప్రాంతాల్లో ఓట్లు ఉన్నట్లు తేలిందని ఆయన తెలిపారు. అయితే, ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా, సమగ్ర విచారణ జరపకుండా ఏ ఒక్క అర్హుడి పేరు ఓటర్ల జాబితా నుంచి తొలగించబోమని సీఈవో ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రకటించిన ముసాయిదా జాబితాపై ఓటర్లు, ప్రజా సంఘాలు తమ అభ్యంతరాలు, సవరణలను దాఖలు చేయడానికి ఆగస్టు 30 వరకు గడువు ఇచ్చారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే అర్హులైన పౌరులు ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమగ్ర పరిశీలన అనంతరం అక్టోబర్ 3న రాష్ట్రంలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కాగా, ముసాయిదా ఓటర్ల జాబితాపై చర్చించేందుకు, సూచనలు స్వీకరించేందుకు వచ్చే నెల (ఆగస్ట్) 4వ తేదీన అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్న విషయం తెలిసిందే.

# జనన-మరణాల బిల్లు ఆమోదం

మొదటి పేజీ తరువాయి





కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన 'జనన, మరణాల నమోదు (సవరణ) బిల్లు 2026'ను లోక్‌సభలో ఎటువంటి చర్చ లేకుండానే ఆమోదింపజేసుకుంది. డిజిటల్ గవర్నెన్స్‌ను పటిష్టం చేయడంతో పాటు, పౌరుల జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను మరింత సరళతరం, ఆధునీకరించే లక్ష్యంతో ఈ సవరణ బిల్లును సభ ముందుకు తీసుకువచ్చారు. సభలో చోటుచేసుకున్న పరిణామాల మధ్య విపక్షాల నిరసనలు/కోలాహలం నడుమ ఎలాంటి సమగ్ర చర్చ జరగకుండానే బిల్లుకు దిగువ సభ ఆమోదముద్ర వేసింది.

ఈ నూతన సవరణ బిల్లు ద్వారా జనన, మరణాల డిజిటల్ రిజిస్ట్రేషన్ విధిగా మారి, జాతీయ, రాష్ట్ర స్థాయి డేటాబేస్‌లు అనుసంధానమవడానికి మార్గం సుగమం కానుంది. ఆధార్, ఓటర్ల జాబితా, పాస్‌పోర్ట్, రేషన్ కార్డుల వంటి పలు ప్రభుత్వ సేవలకు ఈ డేటా అనుసంధానం ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. లోక్‌సభ ఆమోదం పొందడంతో, ఈ బిల్లు తుది చట్ట రూపం దాల్చడానికి తదుపరి ప్రక్రియ కోసం రాజ్యసభ ఆమోదానికి వెళ్లనుంది.

# ఒడిశాలో పీజీ పరీక్ష కలకలం


మొదటి పేజీ తరువాయి



కఠినంగా డిజిటల్ దర్యాప్తు..

ప్రశ్నపత్రం షేర్ అయిన వాట్సాప్ గ్రూప్‌లు, అడ్మిన్‌లు, చాట్‌లు, టైమ్‌స్టాంప్‌లు, డిజిటల్ ఆధారాలను అధికారులు తీవ్రంగా పరిశీలిస్తున్నారు. పరీక్ష హాల్‌లోకి మొబైల్ తీసుకువెళ్లిన వ్యక్తిపై చర్యలకు సిద్ధమవుతున్నారు. మిగిలిన పరీక్షలకు భద్రతను భారీగా పెంచారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావడంపై పూర్తి నిషేధం విధించారు. అంతర్గత విచారణ పూర్తయిన తర్వాత లీక్ ప్రభావం ఎంతవరకు ఉందో అంచనా వేసి, పరీక్షను రద్దు చేయాలా లేదా మళ్లీ నిర్వహించాలా అనే దానిపై యూనివర్సిటీ అధికారిక నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారుల సమాచారం. కాగా, ఇటీవల జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ అంశంపై కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు, తాజాగా పార్లమెంట్‌లో యాంటీ పేపర్ లీక్ బిల్లు 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) చట్టాన్ని' కఠినతరం చేసిన నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# భోగాపురానికి గ్రీన్‌సిగ్నల్




**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అత్యాధునిక అంతర్జాతీయ విమానాశ్రయం కమర్షియల్ కార్యకలాపాలకు సిద్ధమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం అనగా ఆగస్టు 1వ తేదీన ఈ విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, ఆగస్టు 16వ తేదీ అర్ధరాత్రి నుంచి ఏఎస్‌ఆర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనుంది. ప్రస్తుతం ఉన్న వీటిజెడ్ కోడ్‌తోనే కొత్త విమానాశ్రయం సేవలు కొనసాగనున్నాయి.

ఆగస్టు 17వ తేదీ నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం కానుండగా, అక్టోబర్ 24 వరకు అమల్లో ఉండే షెడ్యూల్‌ను ఎయిర్ ఇండియా విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్‌కు రోజూ ఐదు, బెంగళూరుకు రెండు, విజయవాడకు నాలుగు విమాన సర్వీసులు నడవనున్నాయి. దీంతో ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన వైమానిక అనుసంధానం అందుబాటులోకి రానుంది.

అంతర్జాతీయ సేవల విషయంలో కూడా భోగాపురం విమానాశ్రయానికి మంచి ప్రాధాన్యం లభిస్తోంది. ప్రస్తుతం విశాఖ-సింగపూర్ మధ్య వారానికి మూడు రోజులుగా నడుస్తున్న స్కూట్ ఎయిర్ సర్వీసులు ఆగస్టు 17 నుంచి వారానికి నాలుగు రోజులకు పెరగనున్నాయి. అలాగే అబుదాబీకి విమాన సర్వీసులను పునరుద్ధరించేందుకు ఎయిర్‌లైన్స్ సంస్థలు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయి. ఈ మార్గంలో కూడా వారానికి నాలుగు రోజుల పాటు విమానాలు నడిపేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక కేంద్రంగా మారనుంది. దేశీయ, అంతర్జాతీయ కనెక్టివిటీ పెరగడంతో పర్యాటకం, వాణిజ్యం, ఐటీ, పారిశ్రామిక రంగాలకు కొత్త ఊపు లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. వచ్చే 30 సంవత్సరాల పాటు షెడ్యూల్ విమానాల కార్యకలాపాలు ఈ విమానాశ్రయం నుంచే కొనసాగనున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# భారీ నిర్ణయాల భేరి

మొదటి పేజీ తరువాయి

జలాశయాలను వినియోగించుకోవడం వల్ల భూసేకరణ అవసరం తగ్గడమే కాకుండా, ఏటా సుమారు 10 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. విజయవంతమైన ప్రాజెక్టులకు మెగావాట్‌కు రూ. 1 కోటి చొప్పున 'సెంట్రల్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్' లభిస్తుంది.

సముద్ర మంథన్ కు ఆమోదం

దేశీయ చమురు, సహజవాయువు ఉత్పత్తులను పెంచి ఇంధన భద్రతను పటిష్టం చేసేందుకు రూ. 84,084 కోట్లతో 'సముద్ర మంథన్' (జాతీయ ఆఫ్‌షోర్ అన్వేషణ) పథకానికి క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2030-31 వరకు అమలయ్యే ఈ పథకం ద్వారా డీప్‌వాటర్, అల్ట్రా-డీప్‌వాటర్ సముద్ర జలాల్లో శాస్త్రీయ డ్రిల్లింగ్, సీస్మిక్ డేటా సేకరణ చేపడతారు. దీనిద్వారా సముద్ర తీరాల్లో సుమారు 600 మిలియన్ మెట్రిక్ టన్నుల ఆయిల్ ఈక్వివలెంట్ చమురు నిల్వలను వెలికితీసి, మేక్ ఇన్ ఇండియా కింద స్వదేశీ పరిజ్ఞానానికి బాటలు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ౖపీ-కిసాన్ ఐదేళ్లు పొడిగింపు

దేశంలోని రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' పథకాన్ని 2026-27 నుండి 2030-31 వరకు మరో ఐదేళ్ల పాటు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనికోసం రూ. 3.15 లక్షల కోట్ల భారీ నిధులను కేటాయించారు. ఇప్పటివరకు 23 వాయిదాలలో రూ.4.47 లక్షల కోట్లకు పైగా నిధులు డీబీటీ ద్వారా రైతుల ఖాతాల్లో జమకాగా, నీతి ఆయోగ్ అధ్యయనం ప్రకారం 92% మంది రైతులు ఈ సాయాన్ని విత్తనాలు, ఎరువులు, సాగు పెట్టుబడులకే ఉపయోగిస్తున్నారని వెల్లడైంది.

భారత్‌ను అంతర్జాతీయ క్రీడా శక్త్యాలయంగా మార్చేందుకు పొడిగించిన 'ఖేలో ఇండియా' పథకంతో పాటు 'నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్లకు ఆర్థిక సహాయం' నిర్ణయానికి ఆమోదం లభించింది. 2026-27 నుండి 2030-31 కాలానికి గాను రూ. 36,441 కోట్లను కేటాయించారు. పాఠశాల స్థాయి నుండి ప్రతిభను గుర్తించేందుకు 'ఖేలో ఇండియా ఫీడర్ స్కూల్స్ ', KIUV ప్రారంభించడంతో పాటు, క్రీడాకారులకు అంతర్జాతీయ శిక్షణ, సైంటిఫిక్ సపోర్ట్ అందించేందుకు నేషనల్ కోచ్ అక్రిడిటేషన్ బోర్డు ని ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.

# డీఎస్సీపై అంబటి బాంబ్..



**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** గుంటూరులో మెగా డీఎస్సీ నియామకాలపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. మెగా డీఎస్సీ నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, వాటిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ గుంటూరు జాయింట్ కలెక్టర్‌కు వైసీపీ నేతలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఎస్సీ నియామకాల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కుట్రపూరిత ప్రణాళికతో వ్యవహరించిందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అక్రమాలకు పాల్పడ్డారని, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలను తనకు కావాల్సిన వాళ్లకు ఇచ్చుకున్నారని అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'మెగా డీఎస్సీలో మొత్తం 441 పోస్టుల నియామకాల్లో అక్రమాలు జరిగాయి. స్పోర్ట్స్ కోటాలోని కొన్ని పోస్టులను అక్రమంగా కేటాయించారు. మరికొన్ని పోస్టులు డబ్బులు తీసుకుని అమ్ముకున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అనుకూలంగా ఉండే అభ్యర్థులకు లబ్ధి చేకూర్చేందుకే స్పోర్ట్స్ కోటా నిబంధనలను మార్చారు. పరీక్ష నిర్వహణకు ముందు అమల్లో ఉన్న జీవోను రద్దు చేసి.. కొత్త జీవో తీసుకొచ్చారు. నియామకాలు పూర్తైన తర్వాత మళ్లీ పాత జీవోను పునరుద్ధరించారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

'స్పోర్ట్స్ కోటా విషయంలో సాధారణంగా 2 శాతం రిజర్వేషన్ ఉండాల్సి ఉండగా.. దానిని 3 శాతానికి పెంచారు. అంతేకాకుండా స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు డీఎస్సీ పరీక్ష రాయాల్సిన అవసరం లేదని జీవోలో మార్పులు చేశారు. ఈ మార్పుల వల్ల కొందరికి అన్యాయం జరిగింది. నవీన్ అనే అభ్యర్థికి ఉద్యోగం రాకపోవడంతో కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ మొత్తం వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలి. డీఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి. చర్చల పేరుతో అసలు సమస్యను ప్రభుత్వం పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. పరీక్షకు ముందు, తర్వాత జీవోలను మార్చడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం ప్రజలకు వివరించాలి' అని అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు.

అలాగే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేసిన అంబటి రాంబాబు.. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా నిరుద్యోగులకు తగిన ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. నిరుద్యోగ భృతి కూడా అమలు చేయలేదని విమర్శిస్తూ.. ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేశారని అన్నారు. మెగా డీఎస్సీ నియామకాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, నిజాలు వెలుగులోకి తీసుకురావాలని అంబటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


# గోదావరి గర్జన!



**న్యూస్ డెస్క్, 31 జూలై (ఇది కద నిజం):** రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరికి వరద పోటెత్తింది. శుక్రవారం ఉదయం 37.60 అడుగులు ఉన్న నది నీటిమట్టం.. మధ్యాహ్నానికి 48 అడుగులకు చేరింది. దీంతో అధికారులు 11,44,507 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నది నీటిమట్టం గంటగంటకూ పెరుగుతుండటంతో పరివాహక ప్రాంతాల ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అంకిత్ ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 698.02 అడుగులుగా ఉంది. ఇన్ ఫ్లో 10,282 క్యూసెక్కులు ఉంది. అలాగే ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.30 మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,32,785 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 1,32,785 క్యూసెక్కులు కొనసాగుతోంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు ఉండగా.. ప్రస్తుతం 1069 అడుగుల వద్ద నీటిప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 70 వేలు ఉండగా.. ఔట్ ఫ్లో 1000 అడుగులుగా ఉంది. మిడ్ మానేరు పూర్తిస్థాయి నీటిమట్టం 954 అడుగులు కాగా.. ప్రస్తుతం 698.02 అడుగుల వద్ద నీటిప్రవాహం ఉంది. ఇన్ ఫ్లో 18,445 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో 112 క్యూసెక్కులుగా ఉంది.

# చేయూతకు సీఎం గ్రీన్ సిగ్నల్!




**స్పోర్ట్స్ న్యూస్, 31 జూలై (ఇది కద నిజం):** తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నవారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపికబురు చెప్పారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్లను ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయాలని సూచించారు. సీఎం రేవంత్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్కతో సమీక్షలో పాల్గొన్నారు. వెంటనే అర్హుల గుర్తింపు ప్రక్రియను చేపట్టాలని.. రాష్ట్రవ్యాప్తంగా వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులు, తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా బాధితులకు పింఛన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఒకవేళ పింఛన్ తీసుకునే దివ్యాంగులు చనిపోతే.. వారి భార్యలకు వెంటనే పింఛన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ మహిళలకు పంపిణీ చేసే ఇందిరమ్మ చీరలు ఆకట్టుకునే డిజైన్లతో, నాణ్యంగా ఉండాలని సూచించారు సీఎం. నాణ్యత, రంగుల విషయంలో రాజీపడొద్దని.. డిజైన్ల కోసం ఎన్ఐఎఫ్‌టీ విద్యార్థుల సేవల్ని వినియోగించుకోవాలన్నారు.

రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం ఉందని.. పల్లెల్లో తాగు నీటి సరఫరాకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రతి నెలలో ఐదులోపు గ్రామీణ నీటిసరఫరా పథకాల పరిధిలో పని చేసే వారికి వేతనాలు ఇవ్వాలన్నారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో జరిగే అభివృద్ధి పనుల్ని పర్యవేక్షించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి 45 రోజులకు ఒకసారి మండల ప్రజా పరిషత్ సమావేశాలు నిర్వహించాలని.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కూడా ఆహ్వానించాలన్నారు. ఈ సమావేశాలు సర్పంచులు తమ గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయంటున్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో తారు రోడ్లు ఉండాలని సూచించారు.. గ్రామాలకు జనాభా ఆధారంగా వర్గీకరించి పంచాయతీ భవనాలు నిర్మించాలన్నారు.

తెలంగాణలో ఆరుతడి పంటలు, కూరగాయల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ఎల్‌నినో ప్రభావంపై ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ సీఎంకు నివేదికను అందజేయగా.. రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కూరగాయల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని.. ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందిస్తున్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌నినోపై ఇచ్చిన నివేదికలో అంశాలపై చర్చించేందుకు త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందన్నారు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గాయని, భూగర్భ జలాలు పడిపోయాయన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినోతో ఏర్పడే సవాళ్లను ముందుగానే అంచనా వేసి ప్రణాళికను రూపొందించామన్నారు.

## రాజేంద్రనగర్ నూతన ఎస్ హెచ్‌వో ఆర్.వెంకటేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



ఇది కద నిజం,రాజేంద్రనగర్, ఆగస్టు 2026: రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్.వెంకటేశ్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి , రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి పొన్నమోని మల్లేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా బిజెపి ఆఫీస్ సెక్రెటరీ సాబాద విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కాకులారం కృష్ణ కిట్టు, అత్తాపూర్ డివిజన్ పూర్వ అధ్యక్షులు స్టార్ చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.


## కేజీవీఎల్‌తో ట్రాక్టర్ల రాకపోకలు

### దెబ్బతింటున్న రహదారి



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం, జూలై 31: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో కేజీవీఎల్‌తో భారీ లోడ్ మోసే ట్రాక్టర్లు తరచూ రాకపోకలు సాగించడం వల్ల ప్రధాన రహదారి వేగంగా దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక బరువుతో వాహనాలు సంచరించడం వల్ల రహదారిపై గుంతలు ఏర్పడి, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిని పరిరక్షించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గౌరారం ప్రభుత్వ పాఠశాలలో పైకప్పు పెచ్చులు ఊడిపడుతూ విద్యార్థుల భద్రతకు ముప్పు



ఇది కద నిజం,పిట్లం:

కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గౌరారం ప్రభుత్వ పాఠశాల భవనంలో శిథిలావస్థ ఛాయలు ఆందోళన కలిగిస్తున్నాయి. పాఠశాల భవన పైకప్పు నుంచి సిమెంట్ పెచ్చులు క్రమంగా ఊడి కిందపడుతుండటంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనల మధ్య చదువుకోవాల్సి వస్తోంది. వర్షపు నీరు పైకప్పు గుండా లోపలికి ప్రవహించడం వల్లనే ఈ సిమెంట్ పొర దెబ్బతిని పెచ్చులు రాలుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదుల్లో కూర్చునే విద్యార్థుల తలపై ఎక్కడ పెచ్చులు పడతాయోనని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యం ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో నిత్యం వందలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, వారి భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్న ఈ దుస్థితిపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకముందే విద్యాశాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. ఈ భవన పరిస్థితిని పరిశీలించి వెంటనే అత్యవసర మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శంకర్ విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే ఈ సమస్యను జిల్లా అధికారులు వెంటనే దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## పిట్లం--బాన్సువాడ రహదారి గుంతలమయం

### చెరువును తలపిస్తున్న దృశ్యం



ఇది కద నిజం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: పిట్లం,బాన్సువాడ ప్రధాన రహదారిలోని సిద్ధాపూర్ శివారు అటవీ ప్రాంతంలో రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతో గుంతల్లో నీరు నిలిచి చెరువును తలపిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

## నాగిరెడ్డిపల్లిలో అంగరంగ వైభవంగా దుర్గామాత బోనాల వేడుకలు



ఇది కద నిజం: నాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ దుర్గాభవాని అమ్మవారితో పాటు మైసమ్మ, పోచమ్మ, ఊరడమ్మ గ్రామదేవతలకు ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుళ్లు, భక్తిగీతాల నడుమ ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గ్రామ ప్రజలు అమ్మవారిని ప్రార్థిస్తూ గ్రామానికి సుభిక్షం చేకూరాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా కురిసిన వర్షాన్ని భక్తులు అమ్మవారి కరుణగా భావించి హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల పండుగను కనులపండువగా నిర్వహించారు.





# గ్రామాల పురోగతికి సర్పంచ్‌లు, అధికారుల సమన్వయం ముఖ్యం

- జిల్లేడు చౌదరిగూడెం మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ శాఖలు సీజనల్ ఇబ్బందులు లేకుండా చూసుకోండి
- మిషన్ భగీరథ నీరు కలుషితంపై సర్పంచుల ఆవేదన.. అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఇది కద నిజం,జిల్లేడు చౌదరిగూడెం:

ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలు పంతాలు.. ప్రజల అవకాశమిచ్చిన తర్వాత సర్పంచులుగా బాధ్యతలు చేపట్టిన మీరు గ్రామంలో అందరినీ సమన్వయం చేసుకుంటూ అధికారులతో సమస్యలు పరిష్కరించుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశానుసారం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో రైతులను ఎప్పటికప్పుడు ఆరుతడి పంటలను సాగు చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అప్రమత్తం చేయాలని ఏవో రాజేందర్ రెడ్డికి సూచించారు. వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు గ్రామాల్లో క్లస్టర్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలను వివరించి వారు వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. మొలకలు జీడిమెట్లలో ఉన్నందున ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జాకారం సర్పంచ్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందిస్తూ ఐదు నుంచి పది ఎకరాల ప్రభుత్వ స్థలం గుర్తించి ఇక్కడే మొక్కలు పెంచుకునే విధంగా కృషి చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు.

**విద్యుత్ శాఖ ఏఈ నరసింహులు ఎమ్మెల్యే అభినందన**

జిల్లేడు చౌదరిగూడ మండలంలో ఇటీవల విద్యుత్ శాఖ బాధ్యతలు చేపట్టిన నరసింహా అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా స్పందిస్తున్నారని అధికార ప్రతిపక్ష సర్పంచులు ఎమ్మెల్యే ముందు వివరించడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఏ నరసింహులు శభాష్ ఇలాగే పని చేయండి మీకు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి ఏ సామాగ్రి అవసరం ఉందో వెంటనే నాకు చెప్పండి నెలరోజుల్లోగా ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కృషి చేయండి అంటూ సూచించారు. గ్రామాల్లో గెలుపొందిన వారు ప్రజలకు జవాబు దారితనంతో పని చేయాల్సి ఉంటుంది కాబట్టి అధికారులు ఎప్పుడూ వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. ధర్మ తండా బీజాపూర్ పద్మారం ముష్టిపల్లి తుమ్మలపల్లి చౌదరి గూడెం చెగిరెడ్డి ఘనపూర్ గ్రామాల సర్పంచులు పలు విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే వాటిని పరిష్కరించాలని ఏఈకి సూచించారు.

**మిషన్ భగీరథ అట్టర్ ఫ్లాప్ అయ్యింది**

మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో నీటి సరఫరాస క్రమంగా లేకున్నా, పనులు సరిగా పూర్తికాకున్నా పైకి రిపోర్టులు మాత్రం సక్రమంగా పంపించి ప్రజలను ఇబ్బంది పెట్టారని మిషన్ భగీరథ స్కీమ్ అట్టర్ ఫ్లాప్ అయిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పలువురు సర్పంచులు గ్రామాల్లో నీటి సరఫరా సక్రమంగా రావడం లేదని మూడు రోజులు వస్తే మూడు రోజులు ఆపేస్తున్నారని, జిల్లేడులో నీరు పూర్తిగా కలుషితంగా వస్తుందని సర్పంచ్ మౌనిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కాస్లాబాద్ పంచాయితీ ఎన్నారై తండాలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తండావాసులు అంత నేను ఎమ్మెల్యే కాకముందు సమస్యను నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే గిరిజనుల అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో బోరు వేయించి వారికి తాగునీటి సమస్య పరిష్కరించాలని వివరించారు. తెదారుల జేబులు నింపడానికి గత ప్రభుత్వం పని చేసిందని దీనికి అధికారులు సైతం తప్పుడు నివేదికలిచారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

జిల్లేడు చౌదరిగూడా మండలంలో సొంత కార్యాలయాలు నిర్మించడానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లాల్పాడు వరకు నాలుగు లైన్ల రహదారి చౌదరి గూడెం వరకు రెండు లైన్ల దాదారి మంజూరు చేసినట్లు గుర్తు చేశారు ప్రస్తుతం ఎంపీడీవో భవనం నిర్మిస్తున్నారని త్వరలో హాస్పిటల్ కోసం టెంకాయ కొట్టనున్నట్లు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం సైతం మంజూరు చేయించడానికి కృషి చేస్తానని అన్నారు.

**అందరి అభిప్రాయం మేరకే పోలీస్ స్టేషన్ కడదాం**

జిల్లేడు చౌదరిగుడా మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం పై వస్తున్న ఆరోపణల విషయం నాకు ఇటీవల తెలిసిందని ప్రజలు అన్ని పార్టీల నాయకుల అభిప్రాయం మేరకు ప్రజా అవసరాలను పరిగణలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ నిర్మిద్దాం అని అన్నారు. మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మించాలా వద్దా అంటూ సర్పంచ్లను అడిగి తెలుసుకున్నారు సర్పంచులు చప్పట్లతో హాస్పిటల్ మండల కేంద్రంలోని నిర్మించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచులు ఓడిన అభ్యర్థులు గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామాభివృద్ధి కోసం ఏం చేస్తే బాగుంటుంది అన్న విషయాలను పరిగణలోకి తీసుకోవాలని ఏ పరిస్థితుల్లో గెలిచిన ఎలా గెలిచిన ప్రజలు అవకాశం ఇచ్చిన సర్పంచులు శాశ్వతం కానీ ఈ పదవులలో కక్ష సాధింపులకు కాకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలో ముందుకు సాగాలని అవసరమైతే అన్ని శాఖల అధికారులను మండలానికి పంపిస్తానని సర్పంచులందరూ మీ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని అవి పరిష్కారం కాని నేపథ్యంలో నన్ను సైతం ప్రశ్నించే హక్కు మీకు ఉందని స్పష్టం చేశారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కను ఎమ్మెల్యే నాటారు. సమావేశంలో సర్పంచులు చౌదర్ గూడెం శ్వేత చంద్రబాబు గౌడ్, జాకారం చంద్రశేఖర్, పీర్జాపూర్ నర్సింలు, రావిరాల నీలయ్య, తూంపల్లి రామచంద్రయ్య, గుర్రంపల్లి జంగయ్య, ముష్టిపల్లి జంగయ్య, ధర్మ తండా చందు నాయక్, పద్మారం మోనాచారి, వాచ్ తండా రవి నాయక్, ఏదిర విజయలక్ష్మి, చెగిరెడ్డి గణపుర్ పావని, వీరన్నపేట సుమలత, ఇంద్రనగర్ మహబూబ్ బీ, వనంపల్లి అరుణ, తుమ్మలపల్లి సనా, లచంపేట్ సునీత, గాలి గూడెం స్వప్న, జిల్లేడు మౌనిక, వివిధ శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దెల చెరువులో పారిశుధ్య పనుల పరిశీలన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మద్దెల చెరువు గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను సర్పంచ్ కళావతి గంగారాం పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని పంచాయతీ కార్యదర్శి రవికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేరుగు హనుమండ్లు, వార్డు సభ్యులు బుర్రి విఠల్, మేరుగు సంతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగారెడ్డి, గంగాబోయి, సాయిలో, సాయి కుమార్, రమేష్, ఎం. హనుమండ్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా 'తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్' : కవిత



ఇది కద నిజం,హైదరాబాద్, బంజారాహిల్స్: కార్మికులు, ఉద్యోగుల రక్షణే ధ్యేయంగా 'తెలంగాణ రక్షణ సేన ట్రేడ్ యూనియన్' (టీఆర్టీయూ) ఆవిర్భవించింది. బంజారాహిల్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొని, నూతన ట్రేడ్ యూనియన్ లోగోను ఆవిష్కరించి కార్మిక లోకానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమది పూర్తిగా కార్మికుల ఫ్రెండ్లీ పార్టీ అని, భవిష్యత్తులో తాము అధికారంలోకి రాగానే కార్మికుల సంక్షేమానికి పీట వేసే ఫ్రెండ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. లోగోలోని పెన్ను, పాణా అన్ని రంగాల కార్మికులకు తమ పార్టీ అండగా ఉంటుందనే సంకేతాన్ని ఇస్తాయని తెలిపారు. దేశంలో కార్మికుల హక్కులను, శ్రమను కాలరాసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేసిన ఆమె కార్మికులు, యువశక్తి లేని దేశం ముందుకు సాగడం కష్టమన్నారు. ప్రభుత్వాలు ప్రైవేట్ శక్తులకు దోపిడీ మార్గాన్ని చూపుతున్నాయని, ప్రభుత్వ రంగంలోనే కాకుండా ఐటీ, ఫార్మా రంగాల్లోనూ ఉద్యోగ భద్రత కోసం యూనియన్లు అవసరమని అభిప్రాయపడ్డారు. ఇటీవల జీనోమ్ వ్యాలీలో తెలుగు ఉద్యోగులను తొలగించడం యూనియన్లు లేకపోవడానికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్రం తెస్తున్న నూతన లేబర్ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తిరస్కరించి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కనీస వేతనం 26 వేలకు పెంచాలని, ఆటోడ్రైవర్లపై అణచివేత చర్యలు ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్యాయం జరగనివ్వమని, వారి హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని కవిత తేల్చిచెప్పారు.

## పిట్లం చెరువు వద్ద వంగిన విద్యుత్ స్తంభం

### ప్రమాదం పొంచి ఉందని స్థానికుల ఆందోళన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం, జూలై 31: పిట్లం చెరువు కట్ట సమీపంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా వంగిపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు ప్రాంతంలో రాకపోకలు సాగించే ప్రజలకు, వాహనదారులకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వంగిన స్తంభాన్ని సరిచేసి ప్రమాదాన్ని నివారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## చిక్కడపల్లిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

### 20 మందికి కోర్టు ద్వారా జైలు, సామాజిక సేవ, జరిమానా విధింపు

ఇది కద నిజం,హైదరాబాద్: చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 20 మంది వాహనదారులను నాంపల్లిలోని ఎం.ఆర్ . కాంప్లెక్స్‌లో ఉన్న 10వ జీవీఖీజ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ సందర్భంగా నేరం రుజువు కావడంతో కోర్టు వారికి వివిధ రకాల శిక్షలను ఖరారు చేసింది. మొదటిసారి పట్టుబడిన 10 మందికి జరిమానాతో పాటు రెండు నుంచి నాలుగు రోజుల వరకు సామాజిక సేవ చేసే శిక్ష విధించగా, రెండోసారి మరియు మూడోసారి పట్టుబడిన నలుగురు వ్యక్తుల తీవ్రతను బట్టి మూడు, నాలుగు మరియు తొమ్మిది రోజుల పాటు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు. ఈ మొత్తానికి సంబంధించి కోర్టు ద్వారా నిబంధనల ప్రకారం మొత్తం రూ. 1,07,800/- జరిమానా వసూలు చేసినట్లు చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. ఎడుకొండలు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన హెచ్చరించారు.



# సినిమా న్యూస్

## రష్మికకు తీవ్ర గాయం!

సినిమా షూటింగ్‌లో భాగంగా డాన్స్ చేస్తుండగా నేషనల్ క్రష్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆమె తుంటి (హిప్) భాగానికి బలమైన దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే చిత్ర యూనిట్ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. సినిమా షూటింగ్‌లో భాగంగా ఒక హై-ఎనర్జీ డాన్స్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో ఈ అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది. స్టెప్పులేస్తున్న క్రమంలో కాలారిపోవడంతో ఆమె కిందపడిపోయారని, దీంతో తుంటి భాగానికి తీవ్ర గాయమైందని సమాచారం.

6 వారాల పాటు బెడ్ రెస్ట్..

రష్మికను పరిశీలించిన వైద్యులు ఆమెకు తుంటి భాగంలో బలమైన గాయమైనట్లు నిర్ధారించారు. గాయం నుంచి కోలుకోవడానికి ఆమెకు కనీసం ఆరు వారాల (6 వారాలు) పాటు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు స్పష్టమైన సూచనలు చేశారు. దీనివల్ల ఆమె కొద్దిరోజుల పాటు షూటింగ్‌లకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. నటి రష్మిక త్వరగా కోలుకోవాలని, మళ్లీ మునుపటి ఉత్సాహంతో సెట్‌లోకి అడుగుపెట్టాలని ఆమె అభిమానులు, చిత్ర పరిశ్రమ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షిస్తున్నారు. కాగా, ప్రస్తుతం భర్త విజయ్ దేవరకొండతో కలిసి రౌడీ జనార్దన్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.



## రెండో పెళ్లిపై సురేఖావాణి క్లారిటీ!

టాలీవుడ్ నటి సురేఖావాణి ఒకప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎంతోమంది స్టార్ హీరోలతో నటించి ఫుల్ ఫేమ్ రాబట్టుకున్నారు. అయినప్పటికీ గత కొద్ది కాలంగా తెలుగు సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె తమిళ చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం సురేఖావాణి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'నిరమ్'. దర్శకుడు కృష్ణ బలరామ్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో తాన్యా హోప్, ప్రీతి అస్రాని, సురేష్ చక్రవర్తి, శ్రీజిత్ రవి, తిరునావుక్కరసు గజరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కెస్వ్వేర్ సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాకు ఇమ్మాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా జరిగిన ఈ సినిమా ట్రైలర్ విడుదల వేడుకలో సురేఖావాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న పుకార్లు, సోషల్ మీడియా ట్రోలింగ్‌పై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆమె క్లారిటీ ఇచ్చారు.



రెండో పెళ్లి గురించి అడగ్గా.. తనకు ఎలాంటి రెండో పెళ్లి చేసుకునే ఆలోచన లేదని, ఒకవేళ ఆ ఆలోచనే ఉంటే ఇప్పటివరకు ఆగాల్సిన అవసరం ఉండేది కాదని సురేఖావాణి స్పష్టం చేశారు. ప్రస్తుతం తన కూతురికి పెళ్లి చేసే వయసు వచ్చిందని, ఈ సమయంలో తాను పెళ్లి చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. అంతేకాకుండా, తన పెళ్లి మీడియా దృష్టిలో ఎప్పుడో జరిగిపోయిందని.. దాని గురించి ఎప్పుడో వార్తలు కూడా రాసేశారంటూ సరదాగా అన్నారు. ఇక సోషల్ మీడియాలో వచ్చే ట్రోలింగ్ గురించి చెబుతూ.. తనకిష్టమైన పోస్టులు పెడతానని, ఎలా ఫొటోలు దిగాలనిపిస్తే అలాగే దిగుతానని తేల్చిచెప్పారు. చుట్టుపక్కల వాళ్లు ఏమనుకుంటారో తనకి అనవసరమని, తన ఆలోచనంతా తన జీవితం, తన ప్రాధాన్యతల పైనే ఉంటుందని అన్నారు. ఎవరు ఏమనుకున్నా వాటిని పట్టించుకోవడం మానేశానని చెప్పారు. ప్రస్తుతం సురేఖావాణి వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి.

## భయానికి కౌంట్‌డౌన్

ఎంఎస్ రాజు దర్శకత్వంలో రూపొందుతున్న లేటెస్ట్ డివైన్ మిస్టిక్ హారర్ థ్రిల్లర్ 'అగధ'. శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అజయ్ కేఆర్ సమర్పణలో, కాశి విశాలాక్షి బలుసు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్ కుమార్, భాను చందర్, సిజ్జు, వనిత విజయ్ కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్లు ప్రేక్షకులకు ఒక సరికొత్త భయానక అనుభూతిని అందించి, సినిమాపై




అంచనాలను విపరీతంగా పెంచేశాయి.

ఆగస్టు 14న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుండటంతో, మూవీ మేకర్స్ ప్రమోషన్ల వేగాన్ని పెంచారు. ఈ క్రమంలోనే సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ ట్రైలర్ రిలీజ్ డేట్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. హారర్, అతీంద్రియ శక్తులు , పౌరాణిక అంశాల కలయికతో సాగే ఒక అద్భుతమైన ప్రయాణానికి సిద్ధంగా ఉండాలని చిత్ర బృందం పేర్కొంది. వెన్నులో వణుకు పుట్టించే రీతిలో రూపొందించిన 'అగధ' ట్రైలర్‌ను ఆగస్టు 3వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. అలాగే ఆగస్టు 14న థియేటర్లలో మునుపెన్నడూ లేని భయానక అనుభూతిని పొందవచ్చని క్యాప్షన్ జత చేశారు. ప్రమోషనల్ పోస్టర్‌లో దట్టమైన అడవి, పొగమంచు వాతావరణంలో శరీరమంతా ఎర్రటి వస్త్రం చుట్టుకుని, చేతిలో మంత్రదండంతో ఉన్న ఓ వ్యక్తి భయానక లుక్ ప్రేక్షకుల గుండెల్లో గుబులు రేపుతోంది. ప్రస్తుతం ఈ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటుగా హైప్ క్రియేట్ చేస్తోంది.

## మ్యూజిక్ రెడీ మాస్ లోడింగ్!

అఖండ సినిమా నుంచి బాలకృష్ణ నటిస్తున్న ప్రతి చిత్రానికీ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటివరకు వీరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాల్లో 'అఖండ 2'ను మినహాయిస్తే మిగిలినవన్నీ మంచి విజయాలను అందుకున్నాయి. ప్రస్తుతం బాలకృష్ణ, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'ఎన్బీకే111' అనే వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ కథానాయికగా కనిపించనుంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది దసరా లేదా డిసెంబర్‌లో విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో ఆయనను 'ఎన్బీకే111' చిత్రానికి సంబంధించిన సంగీత పనులు దాదాపు పూర్తయ్యాయని, సినిమాకు అద్భుతమైన మ్యూజిక్ సిద్ధమైందని వస్తున్న వార్తలు నిజమేనా? అని ప్రశ్నించారు. దీనికి తమన్ స్పందిస్తూ, అవును, అది నిజమే. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన చాలా వరకు సంగీత పనులు పూర్తయ్యాయి. అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. సంగీతమే కాదు, ఈ చిత్రానికి 'కాంతారా' సినిమాకు పనిచేసిన సినిమాటోగ్రాఫర్ పని చేస్తున్నారు.

ఆయన బాలయ్య గారిని అద్భుతంగా చూపించారు. గ్లింప్స్‌లో కనిపించిన బాలయ్య లుక్ కేవలం శాంపిల్ మాత్రమే. సినిమాలో అసలు అరాచకం ఉంటుంది. ఈ చిత్రానికి అదిరిపోయే టైటిల్ కూడా నిర్ణయించారు. అది రివీల్ చేసిన తర్వాత సినిమాపై హైప్ మరింత పెరుగుతుంది. ఈ సినిమా కచ్చితంగా భారీ విజయం సాధిస్తుందని చెప్పారు. తమన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నందమూరి అభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని నింపాయి. సినిమాపై ఇప్పటికే ఉన్న అంచనాలు మరింత పెరిగాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## జెట్ స్పీడ్‌లో సూర్య48 షూటింగ్

కోలీవుడ్ వర్సటైల్ నటుడు సూర్య ఇటీవల వచ్చిన కరుప్పు సినిమాతో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చాడు. ఆర్జే బాలాజీ డైరెక్ట్ చేసిన ఈ సినిమా ఫైనల్ రన్ లో రూ. 350 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఆ సినిమా హిట్ తో జోష్ మీదున్న సూర్య నెక్ట్స్ వెంకీ అట్లూరి డైరెక్షన్ లో విశ్వనాధ్ అండ్ సన్స్ సినిమాను ఆగస్టులో రిలీజ్ చేస్తున్నాడు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జెట్ స్పీడ్ లో జరుగుతున్నాయి. ఈ గ్యాప్ లో తన నెక్ట్స్ సినిమాలపై ఫోకస్ చేసాడు సూర్య. ఈ నేపథ్యంలో 'జై భీమ్' ఫేమ్ టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు సూర్య.

భారీ బడ్జెట్ పై సూర్య కెరీర్ లో 48వ సినిమాగా తెరకెక్కుతున్నఈ ప్రతిష్టాత్మక చిత్రం షూటింగ్ ప్రస్తుతం చెన్నైలోని ఎగ్మోర్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో సూర్య, కథానాయిక కయాదు లోహర్ లపై కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన కొన్ని యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో సూర్య ఒక డాక్టర్ పాత్రలో కనిపించనున్నారు. 'కేజీఎఫ్', 'కాంతార' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్ ఈ భారీ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ఈ చిత్రానికి యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ స్వరాలు సమకూరుస్తున్నారు. 'జై భీమ్' వంటి నేషనల్ లెవెల్ సెన్సేషన్ తర్వాత సూర్య - జ్ఞానవేల్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై సినీ వర్గాల్లోనూ అభిమానుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి.

